

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
బుధవారం 15 అక్టోబర్ 2025 పేజీలు 8


## అంబాపురంలో..
# అధ్వాన్నంగా శానిటేషన్






- పదిరోజులైన కానరాని సిబ్బంది
- కాల్వల్లో వెదజల్లుతున్న దుర్గంధం
- రోడ్లపై నో బ్లీచింగ్... దోమలతో అల్లాడిపోతున్న అంబాపురం వాసులు
- చెత్త సేకరణకు సిబ్బంది కరువు...బిల్లుల్లో ఆమ్యామ్యాలు..
- పంచాయితీ సెక్రటరీ ఉన్నట్టా లేనట్టా?

వివరాలు 2లో...

## విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి
# సేవలు భేష్



- ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ
- క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేసిన ఆసుపత్రి వైద్యులకు కలెక్టర్, ప్రజా ప్రతినిధుల ప్రశంసలు
- ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా శస్త్ర చికిత్సలు చేయడంపై అభినందన
- డయేరియా కేసులను సమర్థంగా నియంత్రించారని కితాబు
- నూతన వైద్య పరికరాల కొనుగోలుకు ఆమోదం తెలిపిన ఆసుపత్రి అభివృద్ధి సంఘం

వివరాలు 2లో

# కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట

**జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి శుభాష్**



అవనిగడ్డ మేజర్ న్యూస్ : కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తోందని జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి శుభాష్ అన్నారు మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం జరిగింది. నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ సమావేశానికి తరలిరాగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ కార్యకర్తలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు పార్టీ పదవుల విషయంలో తమకు తగిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేయగా పార్టీ కోసం పనిచేసిన ఏ ఒక్కరిని పార్టీ మర్చిపోదని కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గాన్ని జనసేన పార్టీకి 2

# సమాజంపై శ్రద్ధ ఉన్న వాళ్లే సేవలు చేస్తారు



- ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- స్టాక్ ద రూమ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ తూము హన్సిక ఆధ్వర్యంలో 2500 మంది కళాశాల విద్యార్థినులకు ఆర్గానిక్ పాడ్స్ పంపిణీ

7లో

(మొదటిపేజీ తరువాయి)

## కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట

కేటాయించడంతో ఇక్కడ కార్యకర్తలకు ఇన్చార్జి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని ఈ విషయమై అధిష్టానం ఇప్పటికే కసరత్తు ప్రారంభించిందని తెలిపారు నామినేటెడ్ పదవులు వివిధ సమీకరణల మేరకు అధిష్టానం నిర్ణయం తీసుకుందని అయితే నియోజకవర్గం లో పదవుల విషయంలో మిగిలిన మండలాలకు తగిన ప్రాధాన్యత రాని విషయాన్ని తాము ఇప్పటికే పార్టీ దృష్టికి తీసుకెళ్లామని రాబోయే నియామకాల్లో నియోజవర్గంలోని ఆరు మండలాల్లో సమ ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. ఇటీవల తన మంత్రిత్వ శాఖ పనుల ఒత్తిడి కారణంగా అవనిగడ్డ నియోజకవర్గానికి ఎక్కువగా రాలేకపోయానని ఇకపై కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ అవనిగడ్డ నియోజవర్గంలో పార్టీ అత్యంత పటిష్టంగా ఉందని ఇక్కడ పార్టీ ఎమ్మెల్యే లేకపోవడం ఇన్చార్జి లేకపోవడం తో కార్యకర్తలు కొంత అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని త్వరలో పార్టీ అధినాయకత్వం ఈ సమస్యను పరిష్కరిస్తుందని అన్నారు మంత్రి సుభాష్, పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తాను నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొందరు అధికారులు నేటికీ వైసీపీ జమానాలో వ్యవహరించినట్లుగానే వ్యవహరిస్తున్నారని ఇకపై ఇలాంటివి సహించేది లేదని హెచ్చరించారు నియోజకవర్గం లో పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు ఇన్చార్జి మంత్రి సుభాష్ దృష్టికి జిల్లా పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న పార్టీ అధ్యక్షులు ముఖ్య నేతల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే నామినేటెడ్ పదవుల విషయంలో తాను ఇన్చార్జి మంత్రి ద్వారా నివేదికలు పంపించామని పార్టీ పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన టీడీపీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### డ్రోన్ ద్వారా ఔట్ ఫాల్ డ్రైన్ పరిశీలన



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన పర్యాటనలో భాగంగా అజిత్ సింగ్ నగర్ రైల్వే ట్రాక్ రోడ్, జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం ఇళ్ళు, ఎక్స్ఎల్ ప్లాంట్, వాంబే కాలనీ, డిస్పీ ల్యాండ్ రోడ్, ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ, ఔట్ ఫాల్ డ్రైన్ లు పరిశీలించారు. అజిత్ సింగ్ నగర్ రైల్వే ట్రాక్ రోడ్డు వద్ద ఉన్న ఔట్ ఫాల్ డ్రైన్ ను స్వయంగా తానే డ్రోన్ ద్వారా డ్రైన్ లో ప్రవాహాన్ని, అందులో ఉండే వ్యర్థాలను గమనించి, డ్రైన్ ప్రవాహంలో ఎటువంటి అడ్డంకులు ఉండరాదని, అందుకు తగిన చర్యలు అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. జె ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ ఇళ్ల వద్ద పారిశుధ్య నిర్వాహణ పరిశీలించి, అక్కడున్న చెట్ల వ్యర్థాలను, పెరిగిపోయిన తీగలను తొలగించి, పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు అక్కడున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు సమయానికి అన్న క్యాంటీన్ తెరుస్తున్నారా లేదా, ఆహారంలోని నాణ్యత, త్రాగునీటి సౌకర్యాలు తదితర అంశాల పై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఇన్చార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్ ) శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

### సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై బిల్డర్స్ కు అవగాహన

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో నగరంలోని బిల్డర్స్ తో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ లో పన్నుల స్లాబ్ ను తగ్గించిన శుభ సందర్భంగా ఇక బిల్డర్లకు కూడా ప్రత్యేకమైన సేవింగ్స్ చేసుకునే అవకాశం ఉంటుందని నిత్యావసరాలపై ప్రజలకు అవసరమయ్యే ప్రతి వస్తువులపై జీఎస్టి లో స్లాబ్ తగ్గించడం ద్వారా ప్రజలకు మంచి ఆదా ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, బిల్డర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబాపురంలో అధ్వాన్నంగా శానిటేషన్

**పదిరోజులైన కానరాని సిబ్బంది**

**కాల్వల్లో వెదజల్లుతున్న దుర్గంధం**

**రోడ్లపై నో బ్లీచింగ్... దోమలతో అల్లాడిపోతున్న అంబాపురం వాసులు**

**చెత్త సేకరణకు సిబ్బంది కరువు...బిల్లుల్లో ఆమ్యామ్యాలు..**

**పంచాయితీ సెక్రటరీ ఉన్నట్టా లేనట్టా?**





**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** రోడ్లపైన ఎక్కడ చూసిన చెత్తే... కాల్వల్లో పేరుకుపోయిన మురుగుతో వెద జల్లుతున్న దుర్గంధం... బ్లీచింగ్ చల్లక అల్లాడిపోతున్న వీధుల్లో జనం.. చెత్త సేకరణకు సిబ్బంది రాకపోవడంతో రోడ్లపైనే పడేస్తున్న వైనం. వెరసి దగ్గరలోని ఆస్పత్రులకు క్యూ కడుతున్న వైనం.. ఇదేంటి ఇంతలా ఎక్కడ అనుకుంటున్నారా అదేనండి అంబాపురం గ్రామం.. వివరాల్లోకి వెళితే అంబాపురం గ్రామం ఉత్తమ సర్పంచ్ అవార్డ్ దక్కిన గ్రామం. అవార్డు వచ్చిందని సంబరాల్లోనే ఇంకా ఉన్నారనుకుంటా ఊరిలోని మంచీ చెడు చూడడమే మానేశారు సర్పంచ్ అంటూ గుసగుసలు వినబడుతున్నాయి. తాజాగా పంచాయితీ సర్పంచ్ కమాండింగ్ తగ్గింది అనే ఆరోపణలు వినిపిస్తేన్నాయి. పంచాయితీ సెక్రటరీ ఏం చేసినా నోరు మెదపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా అంబాపురంలో శానిటేషన్ అధ్వాన్నంగా మారింది. చెత్త సేకరించే వారు సరిగా డ్యూటీ చేయకపోవడంతో రోడ్లపైనే చెత్తను పడేస్తున్నారు. మరోవైపు ఎప్పటికప్పుడు కాల్వల్లో పేరుకుపోయిన మురుగును తీయకపోవడంతో దోమల వ్యాప్తి తో వీధుల్లోని ప్రజలు అల్లాడిపోతున్నారు. బ్లీచింగ్ కూడా చల్లకపోవడంతో వ్యాధులు ప్రబలి ఆస్పత్రులకు క్యూకడుతున్నారు.



అయితే శానిటేషన్ కాంట్రాక్టర్ ప్రతి రోజు సిబ్బంది భేషుగ్గా పనిచేస్తున్నారని మచ్చర్లు చూపెడుతూ బిల్లులు తీసుకుంటున్నారని, ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన పంచాయితీ సెక్రటరీ కేవలం ఆఫీస్ రూంకే పరిమితమవుతూ ప్రజా సమస్యను గాలికొదిలేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు శానిటేషన్ సిబ్బంది ఉన్న కేవలం కొన్ని వీధుల్లోనే వారితో పనిచేస్తూ మిగిలిన వాటిని విస్మరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే మలేరియా డిపార్ట్ మెంట్ అయితే అంబాపురంలో ఒకటి ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది. గ్రామంలోని అన్ని వీధుల్లో ఫాగింగ్ చేయాలి కాని ఫాగింగ్ కూడా చేయని పరిస్థితి. ఇప్పటికైనా అంబాపురం గ్రామంలో కాల్వల్లో ఎప్పటికప్పుడు పూడికతీత పనులు చేయాలని, దాంతో పాటు చెత్త సేకరణ ప్రతి రోజూ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. చూడాలి పంచాయితీ సెక్రటరీ ఇప్పటికైనా గ్రామంలోని సమస్యలపై దృష్టి పెడతారో లేదోనని.

# విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సేవలు భేష్



**విజయవాడ బ్యూరో, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అందిస్తున్న సేవలు బాగున్నాయని, మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ & ఆసుపత్రి అభివృద్ధి సంఘం చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. మంగళవారం జి జి హెచ్ లో జరిగిన 42వ ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... సాధారణ పౌరులకు మెరుగైన సేవలందించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన పేద, నిరక్షరాస్య రోగులతో గౌరవంగా మెలగాలన్నారు. మానవసేవే మాధవ సేవ అని గుర్తించాలన్నారు. పారిశుద్ధ్యం, మంచినీటి సదుపాయాలు మెరుగవ్వాలన్నారు. సైన్ బోర్డులను, డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. అందుతున్న సేవలు, సదుపాయాలపై ప్రజలు అభిప్రాయం (ఫీడ్ బ్యాక్) తెలపడానికి క్యూఆర్ కోడ్ లను ఉపయోగించాలని ఆదేశించారు. సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేసిన ఈ ఎన్ టి విభాగం హెచ్ ఓ డి డాక్టర్ కే.రవి, ప్లాస్టిక్ సర్జరీ హెచ్ ఓ డి డాక్టర్ మోహన్ లను అభినందించారు. 24 లక్షల రూపాయలతో పేథాలజీ విభాగానికి రెండు స్వయం చాలిత కోయగ్యులో మీటర్ లను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. డయేరియా కేసులు వచ్చిన సమయంలో ఆసుపత్రి వైద్యులు మెరుగైన సేవలందించారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... ప్రైవేటు ఆసుపత్రులు చేయలేని శస్త్ర చికిత్సలను విజయవాడ జీజీహెచ్ వైద్యులు చేయడం అభినందనీయమన్నారు. ఆధునిక పరికరాలను, టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. పేదవాడి కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి సంఘం కో చైర్మన్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... ఆసుపత్రి సేవల విషయంలో పురోగతి కనిపిస్తోందని చెప్పారు. రూపాయి ఖర్చు లేకుండా రోగులకు ఖరీదైన శస్త్ర చికిత్సలు చేయడం గొప్ప విషయం అన్నారు. అంబులెన్స్ ల నిర్వహణపై ఫిర్యాదులు అందుతున్నాయని వీటిపై దృష్టి సారించాలని చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి సంఘం మరో కో చైర్మన్ %c% ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... నూతన భవనం సిద్ధం కాగానే మరింత మెరుగైన సేవలు అందించవచ్చని చెప్పారు. డాక్టర్లు కోరిన పరికరాలను సమకూరుస్తామన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్. ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పలు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. లక్షలు ఖర్చయ్యే శస్త్ర చికిత్సలను పేద రోగులకు ఉచితంగా విజయవంతంగా చేసామన్నారు.

**విజయవంతంగా సంక్లిష్ట శస్త్ర చికిత్సలు**

కంటి లోపల నుంచి మెదడులోకి చొచ్చుకుపోయిన రెండు ఇనుప ముక్కలను తొలగించి ఒక పురుష రోగి ప్రాణాలు కాపాడినట్లు ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మోహన్ తెలిపారు. మెదడులో చీము గడ్డ, చర్మ క్యాన్సర్ ఉన్న ఒక మహిళా రోగికి న్యూరో సర్జరీ, ఆప్తమాలజీ విభాగాల సాయంతో సంక్లిష్ట శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ ఎన్ టి విభాగాధిపతి డాక్టర్ కే రవి మాట్లాడుతూ... ప్రమాదాలు, ఇతర అనారోగ్యాల వల్ల ముఖ ఆకృతి సరిగా లేని వారికి రైనో ప్లాస్టీ చేసి మంచి ముఖ ఆకృతి వచ్చేలా చేస్తున్నామన్నారు. రోగికి నాసికలో ఏర్పడిన కణితిని విజయవంతంగా తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో అదన పు డిఎంఈ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు, జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏ. వెంకటేశ్వరరావు,డీఎంహెచ్వో డాక్టర్ సుహాసిని, జి జి హెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ పద్మావతి, హెచ్ ఓ డి లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# సెటిల్మెంట్ల వేదికగా మారిన నాగాయలంక







**నాగాయలంక అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలోని నాగాయలంక పరిధిలో అత్యధికంగా 22 తీర ప్రాంత గ్రామాలు కలవు. తీర ప్రాంత ప్రజలు అనునిత్యం వారి వారి అవసరాల నిమిత్తం కృష్ణా నది మధ్యలో గల గ్రామాల నుండి బోట్ల సాయంతోనూ పంటు సాయముతోనూ మండలము హెడ్, క్వార్టర్స్ అయిన నాగాయలంక గ్రామానికి వచ్చి కృష్ణా నది ద్వారా సముద్రంలోని వేటాడిన మత్స్య సంపదను గ్రామములో గల రొయ్యల,పీతల చేపలు కంపెనీలు వద్ద విక్రయించి నిత్యవసర వస్తువులు తీసుకొని వెళుతుంటారు. అందరికీ సౌకర్యవంతంగా ఉండేందుకు నాగాయలంక సంత మార్కెట్ ఆవరణలో షెడ్లు నిర్మించినారు కానీ ఎక్కడ పడితే అక్కడ రోడ్లు పక్కన పోరంబోకు స్థలాల్లోనూ కాలువగట్లలను నదులను కలుషితం చేయించుచు అక్రమార్కులు అక్రమ కట్టడాలు నిర్మించుచున్నారు. ఈ విషయము పైన జిల్లా స్థాయి అధికారులకు ఫోటోలతో సహా పర్యావరణ కాలుష్యం అవుతుందని, రాబోయే రోజులలో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయం వారికి ఫిర్యాదు చేయగా వారు పరిశీలించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు పొల్యూషన్ చెయ్యు షెడ్లను అక్రమ నిర్మాణాలను (రోడ్డుప్రక్కన రొయ్యలు పీతలు చేపలుసమీప ప్రాంత నివాసస్తూలకు ఇచ్చింది కలిగించు వ్యక్తుల నిర్మాణాలు) తొలిగించి పొల్యూషన్ లేకుండా చేయమని నోటీసులు గ్రామ పంచాయతీ వారికి మండల రెవెన్యూ అధికారి వారికి జారి చేసి తెలియ పరిచినారు. కానీ అక్రమార్కులు నాగాయలంక పోలీస్ స్టేషన్ అధికారులతో సంప్రదించి రిపోర్ట్ దారుడైన పాత్రికేయుడును బెదిరించి రౌడీ షీట్ ఓపెన్ చేయిస్తామని వారి అండదండలు మాకు ఉన్నాయిని ఇబ్బందిపెడుతున్నారు. పాత్రికేయుడు సమీప పోలీస్ డిపార్ట్మెంట్ నాగాయలంక పోలీస్ డిపార్ట్మెంట్ వారి వద్దకు కంప్లైంట్ వెల్లగా, నానా బూతులు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిఐ అచ్చటనే కూర్చొండ పెట్టి అక్రమ దారులకు సహకరించి ఇంటి వద్ద నుండ వాని తల్లిని అక్రమ దారులు హింసించుచున్న వెళ్ళినియ కుండా చిత్రహింసలకు గురిచేసి, రోడ్డు మార్టిన్ లోపల పొల్యూషన్ సృష్టించుతున్న ప్రక్కన ఉన్న వ్యక్తి ఆధీనంలోని స్థలములోనికి వెళ్లి అక్రమార్కులు గొడవలు సృష్టించినారు. అక్కడ నుండి నాకు కబురు తెలిసినా వెళ్ళుటకు పర్మిషన్ ఇవ్వలేదు ఇబ్బంది కలిగించుచున్న ఆక్రమదారులు సంత మార్కెట్ ఆవరణలో కృష్ణానది వరద కరగట్టు తొలగించి రెండు గృహాలు నిర్మించిన పాలడుగు అగ్రవాణి అనే ఒక వృద్ధ మహిళను తీసుకుని వచ్చి కాల్ మనీ వ్యాపారస్తుడు అయినా కృష్ణాజిల్లాలో మొట్టమొదటిగా ఒక వ్యక్తి మరణమునకు కేంద్రప్రభుత్వ ఉద్యోగి,కారణమైన అరెస్టు కాబడిన లేభాక.

అంకాలరావు రేమాలవారిపాలెం రేషన్ డిపో డీలర్ గారైన రేమాల మురళి కథానాయకుడు సూత్రధారి అయిన చెన్నై రాష్ట్రంలో ఉద్యోగం చేయుచున్న పాలడుగు అగ్రవాణి మనవడు వారి కూతురు వారి తమ్ముడు స్థానిక బియ్యం వ్యాపారస్తుడు తలశిల రాజేశ్వరరావు (చిన్నోడు) టీ కొత్తపాలెం గ్రామం నుండి తీసుకొచ్చిన కిరాయి వ్యక్తుల చేత సబ్బినేని శివ సామ్రాజ్యంని బెదిరించి ఉన్నారు హత్యా ప్రయత్నం చేసి ఉన్నారు. ఒక గురి అయిన స్థలములోని షెడ్లను తొలగించమని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు జారీచేసిన కోత మిషన్ ను గోవిందమ్మ ఉడెన్ వర్క్స్ విస్తీర్ణం పెంచుటకు అక్రమ దారులకు మద్దతుగా న్యాయ వ్యవస్థకు విరుద్ధముగా మద్దతు ఇచ్చినారు. అక్రమార్కులకు సహకరించినారు పనులు చేయించినారు న్యాయ వ్యవస్థకు విరుద్ధముగా కొంత మంది అధికారులు చేయుట చేత జిల్లా స్థాయి అధికారులకు ఉమ్మడి ప్రభుత్వానికి మచ్చ వచ్చే విధంగా చేయుచున్న వ్యక్తులపై ఎంక్వయిరీ చేయించితగుచర్యలుతీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

## మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు



**నాగాయలంక అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** దివి సీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కార్యక్రమాలు ప్రతినిత్యం మండలి వెంకటకృష్ణా రావు అభిమాన సంఘ సభ్యులు నిత్య వేడుక పచ్చ కళ్యాణంగా జరుగుచున్నవి. 1977 దివి సీమ ఉప్పెన సందర్భంగా దివిసీమ ప్రాంత వాసులకు, నిరుపేదలకు సర్వంకోల్పోయిన,అభాగ్యులకు ఆమహానుభావుడు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని దివిసీమ ప్రాంత ప్రజలు అనునిత్యం ఇచ్చట జరిగిన పాత జ్ఞాపకాలతో పెద్దలు వారి వారి పిల్లలకు ఆ మహోన్నత వ్యక్తి చేసిన సేవలు గురించి తెలియపరుచుతూ మీరు కూడా కనీసం మీ వంతు సాయంగా, ఆమహానుభావుడు చేసిన సేవాకార్యక్రమంలో మీరు కూడా చేయండి దివి సీమకు మంచి పేరు తీసుకు నురండి అని తెలియ జేయు చున్నారు. ఆయన చేసిన ఆదర్శ వివాహాలు వారు సమకూర్చిన ప్రతిభ పాఠవ్యాలు ఆదర్శాలు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేయగలరని వారి వారి సన్నిహిత సహచరులతో వారి గురించి వారి ఆదర్శాల గురించి వివరించుచున్నారు. ఈరోజు దివిసీమ ప్రాంత మత్స్యకార సోదరులు మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించినారు. ఈ కార్యక్రమంలో నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జున్ (చిన్న బాబు) టీ కొత్తపాలెం మాజీ సర్పంచ్ మెండు లక్ష్మణరావు, దివి మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్, రేమాల బాబురావు మాదివాడ అర్జున్ రావు భోగాది సతీష్ భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ బండ్రెడ్డి.హరి తానంకి చంటి గుడివాక.శివరావు, తలశిల రాఘవరావు, తలశిల స్వర్ణలత, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుడివాక శివాజీ మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి బోసు రిటైర్డ్ఎంఈఓ, తలశిల.రామకృష్ణ( చౌదరిమాష్టర్)తాడేపల్లి పాపారావు ఒకపట్ల వారి పాలెం సర్పంచ్ అంబటి శ్యాం ప్రసాద్ భోగి రెడ్డి బుజ్జి చందన సుబ్బారావు పెద్దలు మండలి అభిమానులు పాల్గొని కార్యక్రమాలు జయప్రదం చేశారు.

## నకిలీ మద్యం ఊహాగానాలలో వాస్తవం లేదు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గానికి చెందిన తుంగల సుధాకర్‌కు నకిలీ మద్యం తయారీదారుడు అద్దేపల్లి జనార్ధనరావుతో వ్యాపార సంబంధాలు ఉన్న నేపథ్యంలో నియోజకవర్గంలో కూడా నకిలీ మద్యం చలామణీ అయినట్లు వస్తున్న ఊహాగానాల్లో వాస్తవం లేదని ఎక్సయిజ్ సీఐ గిరిజ స్పష్టం చేసారు. అవనిగడ్డ ఎక్సయిజ్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో గిరిజ మాట్లాడుతూ తుంగల సుధాకర్ అద్దేపల్లి జనార్ధన రావుతో వ్యాపార సంబంధాలు ఉన్న నేపథ్యంలో నియోజకవర్గంలో కూడా నకిలీ మద్యం అమ్ముతున్నారంటూ వస్తున్న ప్రచారాలను ఇచ్చారు. సుధాకర్ అద్దేపల్లి సుధీర్ కలసి హైదరాబాద్‌లో ఈ 7 బార్ నిర్వహించారని, అవనిగడ్డలో సుధాకర్ ఏ ఒక్క వైన్ షాపులో గానీ బార్ లో గానీ లైసెన్సు దారుడు కాదని స్పష్టం చేశారు. ఈలచెట్ల దిబ్బ గ్రామంలో పట్టుబడిన మద్యం డ్యూటీ పెయిడ్ మాధ్యమేనని రేపల్లె నుంచి ఆ గ్రామానికి వెళ్లగా ఎక్సైజ్ సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారని తెలిపారు. గుల్లలమోద గ్రామానికి చెందిన వ్యక్తిని విజయవాడ పోలీసులు అనకాపల్లిలో జరిగిన అక్రమ మద్యం ఘటనలో పట్టుకున్నారని, అతని నుంచి వచ్చిన సమాచారంతో రేపల్లె ప్రాతంలో అక్రమ మద్యాన్ని పట్టుకున్నారని, నియోజకవర్గంలో ఎక్కడా ఆ మద్యం చలామణీ కాలేదని వివరించారు. ప్రస్తుతం తుంగల సుధాకర్ ఎక్కడా మద్యం వ్యవహారాల్లో కలుగచేసుకోవడంలేదని తమ విచారణలో తేలినట్లు సీఐ గిరిజ చెప్పారు.

## శ్రీనివాసరావు మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మేడూరు గ్రామ శివారు ముత్తరాశిపాలెంలో గంజాల వీర శ్రీనివాసరావు మరణించగా మంగళవారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రఖ్యాత అరకు వ్యాలీ నుండి సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ

### అరకు ఇన్‌స్టంట్ కాఫీని విడుదల చేసిన ఆర్గానిక్ ఇండియా




**విజయవాడ మేజర్ న్యూస్ :** టాటా ఉత్పత్తి అయిన ఆర్గానిక్ ఇండియా, ఇటీవల అరకు ఇన్‌స్టంట్ కాఫీని విడుదల చేసింది, ప్రీమియం 100% అరబికా కాఫీతో తయారు చేయబడిన సర్టిఫైడ్ ఆర్గానిక్ కాఫీ మిశ్రమం ఇది. అత్యంతసహజమైన అరకు వ్యాలీ భూముల నుండి తీసుకోబడిన ఈ ఉత్పత్తినైతికంగా సాగు చేసిన సేంద్రీయ పదార్థాల వేడుక. పర్యావరణం, స్థానిక సమాజాలసాధికారత పట్ల బ్రాండ్ యొక్క అచంచలమైన నిబద్ధతకు ఈ ఆవిష్కరణ ఒక నిదర్శనం. నిబద్ధతతో రూపొందించబడిన ఈ ఇన్‌స్టంట్ కాఫీ కేవలం పానీయం కంటే ఎక్కువ – ఇది ప్రతి కప్పులోకలిపిన స్వచ్ఛత, స్థిరత్వం, సంస్కృతి యొక్కమిశ్రమం. ఆర్గానిక్ ఇండియా అరకు కాఫీ 100% ప్రీమియం అరబికా బీన్స్‌తో తయారు చేయబడింది, ఇది రుచికరమైన ఫ్రూటీ, చాక్లెట్ నోట్‌తో గొప్ప, మృదువైన సువాసననుఅందిస్తుంది. అరకు లోయలో ఎత్తైన ప్రాంతాలు అంటే సుమారు 3000 అడుగుల ఎత్తులో పెరిగిన ఈ ఉత్పత్తి దాని విభిన్న మూలం నుండి దాని ప్రత్యేకగుర్తింపును పొందింది. ఈ ప్రాంతం యొక్క సారవంతమైన నేల, చల్లని వాతావరణం, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు ప్రకృతి, కాఫీరెండింటినీ ఆరాధించే వారికి దీనిని ఒక ప్రత్యేకమైన ఎంపికగా చేస్తాయి. అరకు లోయనుండి కాఫీని సేకరించడం ద్వారా, బ్రాండ్ ఉత్పత్తిని పెంచుతోంది, ఇది స్థానిక గిరిజన రైతులకు వారి గొప్పవ్యవసాయ వారసత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంరక్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ ఆవిష్కరణ గురించి టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ప్యాకేజ్డ్ బేవరేజెస్, ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు శ్రీ పునీత్ దాస్ మాట్లాడుతూ "టాటా ఉత్పత్తి, ఆర్గానిక్ ఇండియా, నిజంగా వినియోగదారులకు మాత్రమే కాకుండా పర్యావరణం, దానిలో భాగమైన సమాజాలకు కూడా ప్రయోజనం చేకూర్చే ఉత్పత్తులను అభివృద్ధి చేయడంనమ్ముతుంది. పర్యావరణ పరిరక్షణ పట్ల బ్రాండ్ యొక్క నిబద్ధతకు ఒక ఉదాహరణ, అరకు ఇన్‌స్టంట్ కాఫీ. ఈ ఉత్పత్తి కాఫీప్రియులకు అరకు లోయ రైతుల పనితనంను వేడుక జరుపుకునే ప్రత్యేకమైన మిశ్రమాన్నిఅందిస్తుంది" అని అన్నారు. ఈ ఉత్పత్తి 50 గ్రాముల ధర రూ. 500. ఆర్గానిక్ ఇండియావెబ్‌సైట్, అమెజాన్, ఆర్గానిక్ ఇండియా స్టోర్‌లతోసహా వివిధ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది.

## నవరాత్రుల్లో విక్రయాల్లో రికార్డు సృష్టించిన శాంసంగ్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, సానుకూల వినియోగదారుల సెంటిమెంట్లు, ఆకర్షణీయమైన పండుగ డీల్స్, టెలివిజన్‌లు, ఎయిర్ కండిషనర్‌లపై జిఎస్‌టి రేట్ల తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలకు బలమైన ప్రారంభాన్ని పొందినట్లు ప్రకటించింది. శాంసంగ్ తన గెలాక్సీ ఏఐ-ఆధారిత జెడ్ ఫోల్డ్7 ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్, గెలాక్సీ ఎస్25 సిరీస్, గెలాక్సీ ఎస్24 సిరీస్ పోర్ట్‌ఫోలియో నేతృత్వంలో, నవరాత్రి, దసరా పండుగ కాలంలో తన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని తెలిపింది. అంతేకాకుండా టెలివిజన్‌లు, ఎయిర్ కండిషనర్‌ల అమ్మకాల్లోనూ రికార్డు వృద్ధి నమోదయినట్లు శాంసంగ్ పేర్కొంది.

## లారీ ఢీకొనడంతో యువకుడు మృతి



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** లారీ ఢీకొనడంతో ఓ యువ కుడు మృతి చెందాడు. ఈ సంఘటన బందరు మండలం మరిచేపల్లి గ్రామం హైవేపై జరిగింది. మచిలీ పట్నం మూడు స్తంభాలకు చెందిన యువకుడిగా గుర్తించిన పోలీసులు.మృతుడు తోట యశ్వంత్ 20 సంవత్సరాలు వయస్సు వెండి పనులు చేస్తుంటాడు. సోమవారం రాత్రి స్నేహితులతో కలిసి బైక్ పై అరశేపల్లి హైవే నుండి ఇంటికి వస్తుండగా జరిగిన ప్రమాదం. బైక్ లారీనీ ఢీకొనడంతో పాటు యస్వంత్ పొట్టపై నుండి వెళ్లిపోయిన లారీ. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న యువకుడిని 108 ద్వారా మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించిన ఓ ప్రయాణికుడు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడకు తరలించిన వైద్యులు. విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిన యశ్వంత్.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు.తొలుత యశ్వంత్ ది హత్య అంటూ నగరంలో జరిగిన ప్రచారం.విచారణలో సి సి ఫుటేజీల ద్వారా ఆధారాలు సేకరించి రోడ్డు ప్రమాదంగా ప్రకటించిన పోలీసులు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించనున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

# జీఎస్టీ సంస్కరణలతో నిర్మాణ రంగానికి ఊతం

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో నిర్మాణ ఖర్చులు తగ్గుదల : మంత్రి వాసంశెట్టి సుభాష్





పమిడిముక్కల మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను సంస్కరణలతో నిర్మాణ రంగానికి ఊతం లభించిందని, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తో నిర్మాణ ఖర్చులు తగ్గాయని కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం వీరంకిలాకులో జరిగిన జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు అధిక ప్రయోజనం చేకూరిందన్నారు. గతంలో 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంతో నాలుగు రకాల జీఎస్టీ పన్నుల స్లాబులు ఉండేవని, అయితే కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22వ తేదీ నుంచి పేద, మధ్యతరగతి ప్రజల ప్రయోజనం చేకూర్చే విధంగా కేవలం 5 శాతం, 18 శాతంతో మాత్రమే జీఎస్టీ స్లాబులను ఉంచే విధంగా సంస్కరణలను చేపట్టిందన్నారు. నిత్యావసర వస్తువులు, ప్రాణాంతక వ్యాధుల మందులు, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై ప్రభుత్వం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం గొప్ప శుభ పరిణామం అన్నారు. గత ఐదు సంవత్సరాలలో దాదాపుగా 21 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక అవస్థలు పడ్డారని, ప్రస్తుతం నిర్మాణ సామాగ్రిపై జీఎస్టీ తగ్గింపుతో వారందరికీ ఎల్లప్పుడూ ఉపాధి లభిస్తుందన్నారు. సిమెంటుపై గతంలో 28 శాతం జీఎస్టీ ఉండగా, ఇప్పుడు 18 శాతానికి తగ్గి 10 శాతం వరకు పొదుపు లభించిందన్నారు. అదేవిధంగా మార్బుల్ గ్రానైట్ బ్లాక్స్, ఇసుక, ఇటుకలు, వెదురు, ఫ్లోరింగ్, వడ్రంగి పరికరాలు, సున్నం, ఇటుకలపై గతంలోని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గి 7 శాతం మేర ప్రయోజనం కలిగిందని మంత్రి వివరించారు. ఆ విధంగా వెయ్యి చదరపు అడుగుల ఇంటి నిర్మాణ ఖర్చు సుమారు రూ.30 లక్షలు అయితే, ప్రస్తుత జీఎస్టీ తగ్గింపుతో మొత్తం మీద దాదాపు రూ.1.37 లక్షల మేర పొదుపు చేకూరుతుందన్నారు.

ఈ ఏడాది 1,146 మంది బాల కార్మికులను గుర్తించి వారిని పాఠశాలకు పంపించడం జరిగిందని మంత్రి తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు నిర్మాణంలో వస్తున్న కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం పై వర్క్ షాప్ లు నిర్వహించి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు మేలుకలిగించే చారిత్రాత్మక అడుగు అని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో సాధారణ కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని, ముఖ్యంగా కూలీలు, రైతులు, చిరు వ్యాపారులు, మధ్యతరగతి ప్రజల జీవన వ్యయాలు తగ్గుతాయని తెలిపారు. ఇదే సమయంలో వ్యాపార రంగం ఊపిరి పీలుస్తుందని, ఉత్పత్తి ఖర్చులు తగ్గడంతో వస్తువుల ధరలు తగ్గి వినియోగదారులకు లాభం చేకూరుతుందని వివరించారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ దుకాణదారులు, చిరు వ్యాపారులు, రైతులు, మహిళా సంఘాలతో సమావేశమై జీఎస్టీ తగ్గింపుతో కలిగే లాభాలను సులభమైన పద్ధతి లో మంత్రి సుభాష్, ఎమ్మెల్యే కుమార్ రాజా లు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, తెలుగు మహిళ జిల్లా అధికార ప్రతినిధి మైనేని ఇందిర, తహసీల్దార్ సిహెచ్.నవీన్ కుమార్, ఎండిఓ వీర్ల సీతారామరాజు, పార్టీ నాయకులు లింగమనేని బాబురావు తదితరులతో పాటు కూటమి నాయకులు, తెలుగు మహిళలు, తెలుగు యువత, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



### అడ్డాడలో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం

పామర్రు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అడ్డాడ గ్రామంలో మంగళవారం సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలో జీఎస్టీ తగ్గింపు పై పలువురికి అవగాహన కల్పించారు. ప్రధానంగా దుకాణాల వద్ద ప్రజలకు ఈ విషయంపై అవగాహన కల్పించడంతోపాటు, దుకాణ యజమానులతో కూడా జీఎస్టీ తగ్గింపు గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాటూరి శ్రీనివాసరావు, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎంపీ బాలశౌరి సమక్షంలో జనసేనలో చేరికలు



పమిడిముక్కల మేజర్ న్యూస్ : పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం ముళ్ళపూడి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ తో పాటు ఆ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పలువురు జనసేన పార్టీలో చేరారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి సమక్షంలో గ్రామ సర్పంచ్ పక్కాల అంజిబాబు తో పాటు సుమారు 200మంది వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ ఎంపీ బాలశౌరి జనసేన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆయన పనితీరు నచ్చి వీరంతా పార్టీలో చేరారని బాలశౌరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పమిడిముక్కల మండల పార్టీ అధ్యక్షులు సనకా కిరణ్ లతోపాటు పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు. కాగా గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలో చేరడం విశేషం.

### ప్రజా సమస్యల పరిష్కరించాలి



ఏ.కొండూరు, మేజర్ న్యూస్: ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పానేం ఆనందరావు మాట్లాడుతూ ముత్యాలమ్మ గుట్టమీద గత 20 సంవత్సరాల నుండి నివాసముంటున్న ప్రజలకు ఇప్పటివరకు రోడ్డు సౌకర్యం విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో చీకట్లో బయటికి రావాలంటే విష సర్పాలు ఉంటాయని భయంతో ప్రజలు భయపడుతున్నారని అక్కడ రైతు భరోసా కేంద్రం కూడా నిర్మించారని విద్యుత్, రహదా సౌకర్యం లేదన్నారు. ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పోసి ఐదు సంవత్సరాలు అవుతున్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ సౌకర్యం లేదన్నారు. చంద్రయ్య చేలో గత నలభై సంవత్సరాల నుండి ప్రజలు నివాసం ఉంటున్న రోడ్డు సౌకర్యం లేక వర్షం పడితే మోకాళ్ళ లోతు నీళ్లలో నడవాల్సి వస్తుందని గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినత పత్రాన్ని పంచాయతీ సెక్రెటరీ గోపికృష్ణకు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సోమా మోహన్ రావు, సిపిఎం పార్టీ ఏడవ వార్డు మెంబర్ మేకల నాగరాజు, కొంగల వెంగయ్య, రామాల కుమారి, మరీదు కళ్యాణి, మాతరపు నాగరాజు మరీదు గోపాలరావు మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



భరతమాత ముద్దుబిడ్డగా

## కొండదాసుల లక్ష్మణ సమాజానికి సేవలు

### డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ

మచిలీపట్నం మేజర్ న్యూస్ : భారతదేశ రక్షణ విభాగంలో సైనికుడిగా దేశానికి సేవలందించి పదవీ విరమణ చేసిన అనంతరం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి భరతమాత ముద్దుబిడ్డగా కొండదాసుల లక్ష్మణ సమాజానికి సేవలు అందించారని డీసీఎంఎస్ బండి రామకృష్ణ అన్నారు. వారి చివరి కోరికగా తన మరణాంతరం తన శరీరాన్ని వైద్య కళాశాలకు అప్పజెప్పాలని కుటుంబ సభ్యులకు తెలపడంతో కొండదాసు లక్ష్మణ కోరిక మేరకు వారి తనయుడు నాగభూషణం, కుటుంబ సభ్యులు కొండదాసుల లక్ష్మణ మరణాంతరం తండ్రి యొక్క పార్థివదేహాన్ని తనయుడు నాగభూషణం మచిలీపట్నం వైద్య కళాశాలకు అప్పజెప్పి తండ్రి కోరికను నెరవేర్చారని రామకృష్ణ తెలిపారు. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరియసి ఏ తల్లి నిను కన్నదో ఆ తల్లినే కన్న భూమి గొప్పది రా నీ తల్లి మోసేది నవమాసాలేరా ఈ తల్లి మోయాలి కడవరకు రా కట్టే కాలే వరకురా ఆ రుణం తలకొరివితో తీరేను రా ఈ రుణం ఏ రూపాన తీరేది రా ఆ రూపమే ఈ జవానురా త్యాగానికి మరో రూపు నీవురా అన్న పదాలకు నిలువెత్తు నిదర్శనంగా కొండదాసుల లక్ష్మణ నిలిచారని ఇది మన అందరికీ గర్వకారణం అని వారిని ఆదర్శంగా తీసుకుని సమాజానికి మన వంతు సేవ చేయాలని రామకృష్ణ పేర్కొన్నారు. శ్రీ కొండదాసుల లక్ష్మణ ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని పలువురు ప్రముఖులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్,టీడీపీ నాయకులు రాయపూడి చిన్ని, రమణ ఘంట వెంకట సురేష్, కొండ దాసుల లక్ష్మణ కుటుంబ సభ్యులు స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగానికి సంభాషణా నైపుణ్యం

### భావవ్యక్తీకరణ అవసరం : ఉపకులపతి ఆచార్య కె రాంజీ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : విద్యార్థత ఉద్యోగంలో ప్రవేశానికి మాత్రమే ఉపయోగపడుతుందని, సంభాషణా నైపుణ్యం భావవ్యక్తీకరణలో రాణించడం ద్వారానే భవిష్యత్ ఉంటుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు.కృష్ణా యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో సంభాషణా నైపుణ్యాలు విజయానికి ద్వారం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.యూనివర్సిటీలో త్వరలో ప్రాంగణ ఎంపికలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులను ప్రాంగణ ఎంపికలకు సన్నద్ధం చేయుటకు త్వరలో పెద్ద ఎత్తున ఆయా రంగాలలో విశిష్ట వ్యక్తులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి, ప్రధాన వక్తగా విశ్రాంత ఐ ఎ ఎస్ అధికారిడా. జి. కొండలరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి పోటీ యుగంలో సంభాషణా నైపుణ్యాలు వ్యక్తిగత, వృత్తి జీవితంలో విజయానికి అత్యంత కీలకమని తెలిపారు. మాటల ద్వారా మన ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచగలిగే సామర్థ్యం ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు.సమర్థవంతమైన కమ్యూనికేషన్ విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు, ఉద్యోగ అవకాశాలను కూడా విస్తరించగలదని వివరించారు.విద్యార్థులకు ఫార్మసీ రంగంలో గల విస్తృత అవకాశాల గురించి తెలుపుతూ,ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్ పాత్రను వివరించారు. ఐయోడిన్ డిసార్డర్ డెఫిషెన్సీ గురించి, మలేరియా వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాంబాబు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన గృహాలు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పెడన మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని పైడమ్మ లేఅవుట్, పల్లోటి కాలనీ, నాలుగో వార్డు పాతపేట ప్రాంతాల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలను కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. ఈ మేరకు ఆయన మంగళవారం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణాలకు అయ్యే వ్యయాలు, పనుల నాణ్యత, నిర్మాణ దశలపై అధికారులు, కాంట్రాక్టర్లను వివరణ కోరారు. అనంతరం పల్లోటి కాలనీని సందర్శించిన కలెక్టర్కు స్థానికులు పలు సమస్యలను వివరించారు. కాలనీలో రహదారులు, నీటి సరఫరా, చెత్త సేకరణ, వీధి దీపాల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వారు తెలిపారు. నివాసుల సమస్యలు విన్న కలెక్టర్ వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారులను పిలిచి, పల్లోటి కాలనీలో రహదారులు, వీధి దీపాలు, చెత్త సేకరణ వంటి పనులను తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ మున్సిపల్ అధికారులు సచివాలయ అధికారులు తదితరులు ఉన్నారు.

## నారా లోకేష్ నిరంతర కృషితో ఏపీలో గూగుల్ ఏఐ హబ్ సంస్థ ఏర్పాటు : మూల్పూరి సాయి కళ్యాణి



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతర కృషితో ఆంధ్ర ప్రదేశ్ రూపురేఖలు మారబోతున్నాయని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలుపుతిప్పే అతిపెద్ద ప్రాజెక్టుకు న్యూఢిల్లీలో అవగాహన ఒప్పందం కుదిరింది. భారత ఎఐ శక్తిలో భాగంగా కూటమి ప్రభుత్వం విశాఖపట్నంలో దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు (ఏఐ) కేంద్రాన్ని "గూగుల్ ఏఐ హబ్" పేరుతో శ్రీకారం చుట్టింది. ఈ మెరకు మూల్పూరి సాయి కళ్యాణి మంగ ళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా సాయి కళ్యాణి మాట్లాడుతూ విశాఖపట్నంలో చరిత్రాత్మక గూగుల్ ఎఐ హబ్ ఒప్పందాంతో ఏపీ చరిత్రలో మరో మైలురాయిగా నిలవబోతోందని తెలిపారు. పది బిలియన్ అమెరికన్ డాలర్ల (సుమారు రూ. 87,250)తో గూగుల్ 1 గిగావాట్ హైపర్స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు సంబంధించిన ఎంఓయుపై న్యూఢిల్లీలో సంతకాలు చేయడంతో భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడగా రికార్డు సృష్టించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్థాయిని, రాష్ట్రంలోని యువత కోసం విస్తృత స్థాయి ఏఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబు కూటమి ప్రభుత్వం అమలు చేయడంతో టెక్నా లజీ, ఇన్నొవేషన్ రంగాల్లో మన రాష్ట్రం ప్రధాన కేంద్రంగా మారుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వ్యాపార అనుకూల విధానాలను అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ను జాతీయ స్థాయి ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ గా అభివృద్ధి చేయడమే చంద్రబాబు ప్రజాప్రభుత్వ లక్ష్యమని కళ్యాణి తెలిపారు.

## 350 మందికి అన్న సమారాధన



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** స్థానిక హనుమాన్ జంక్షన్ లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం 350 మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని భక్తులకు సేవలు చేశారు.

# నాగార్జునసాగర్ జలాలను సద్వినియోగం చేసుకోవాలి



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** నాగార్జునసా గర్ ఎడమ కాలువ 3వ జోన్కు విడుదలవుతున్న సాగర్ జలాలతో ఆయకట్టులోని చెరువులను నింపుకుని సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఆయకట్టుదారులకు సూచించారు. మంగళవారం బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో అంపాపురం సబ్ మైనర్ కాలువ నుండి రంగన్నగూడెం గ్రామంలోని కురివిడిగుంట చెరువుకు విడుదలవుతున్న సాగర్ జలాలను నూజివీడు ఎన్.ఎస్.పి. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.సీతారావమ్మ, మల్లవల్లి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు,ఆయకట్టుదారులతో కలిసి అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ గోపాల కృష్ణారావు మాట్లాడుతూ గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, యార్లగడ్డ వెంకట్రావు ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులతో మాట్లాడి విశేష కృషి చేయటం వల్ల నాగార్జునసాగర్ డ్యామ్ నుండి ఎన్నో అవరోధాలను దాటి 290 కి.మీ. ప్రయాణించి ఈ ప్రాంతానికి సాగర్ జలాలు వచ్చాయని, ఇంతవరకు ఎన్.ఎస్.పి. ఆయకట్టు చివరి ప్రాంతమైన బాపులపాడు మండలంలో మల్లవల్లి, రంగన్నగూడెం వరకు మాత్రమే సాగర్ వరద జలాలు చేరాయని, ఇంకా ఆయకట్టులోని బండారుగూడెం, కోడూరుపాడు, వీరవల్లి, రేమల్లి, వేలేరులకు ఇవ్వవలసి ఉన్నదని, పైన ఉన్న ఆయకట్టుదారులు నీటిని వృధా కాకుండా ఆయకట్టు చివరి ప్రాంతానికి సాగర్ జలాలు రావటానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ డ్యామ్ నుండి సాగునీరు విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డకు ఆయకట్టుదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం సాగునీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు బత్తుల సాంబశివరావు, ఆయకట్టు ప్రముఖులు కొలుసు శివయ్య, అక్కినేని కృష్ణాజి, కసుకుర్తి సుభాస్ చంద్రబోస్, బెజవాడ వెంకట కృష్ణారావు, ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.ప్రసన్నకుమార్, యార్లగడ్డ నవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, రైతులకు సంధానకర్తలుగా ప్రావీణ్యతతో సేవలందించండి




**గుడ్లవల్లేరు అక్టోబర్ 14 మేజర్ న్యూస్:** స్థానిక నెహ్రూ పశువుల సంత ప్రాంగణంలోని పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకుల కార్యాలయం మీటింగ్ హాలులో జిల్లాలోని పశు సంవర్ధక సహాయకులకు జునోటిక్ డిసీజెస్ – వల్స మన్ పై అంతర్జాతీయ ఎన్జీవో సంస్థ జాన్ హాఫ్ నిక్స్ యూనివర్సిటీ సంస్థ ఆధ్వర్యంలో సెమినార్ మంగళవారం జరిగింది. సాంకేతిక సలహాలు, జ్ఞాన సంబంధమైన విషయాలు పశు సంవర్ధక శాఖ వారికి అందించాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన సెమినార్ కు ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా పరిషత్ సిఇఓ కన్నమ నాయుడు హాజరై పశు సంవర్ధక శాఖ అధికారులతో కలసి జ్యోతి ప్రజ్వలనచేసి సదస్సును ప్రారంభిస్తూ పశు సంవర్ధక శాఖ పురోభివృద్ధికి, సహాయకుల పనితీరు మెరుగుపరచడానికి, ప్రభుత్వానికి రైతులకు మధ్య సంధాన కర్తలుగా ప్రత్యేక ప్రావీణ్యతతో సేవలు అందించాలంటూ సహాయకులకు, పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆత్మీయ ఉపన్యాసం చేసారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన రెండు సెషన్స్ లో కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ చిన నరసింహులు, గుడ్లవల్లేరు ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, గుడ్లవల్లేరు డివిజన్ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, ఇతర వైద్య సిబ్బంది, ఎన్జీవో స్పాన్సర్ డాక్టర్ సొహైల్, డాక్టర్ హనుమంత రావు, డాక్టర్ జగన్నాధరావు, డాక్టర్ రాజీవ్ సహాయకులకు సదస్సు ముఖ్యాంశాలపై వ్యక్తిగతంగా, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరణాత్మక సందేశం చేసారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లా పరిషత్ సిఇఓ కన్నమనాయుడు ను పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రత్యేక రీతిలో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాలోని పశు సంవర్ధక సహాయకులు 75 మందికి అవగాహనా సదస్సు అనంతరం పరీక్ష నిర్వహించడమేకాక, వారినుండి ఫీడ్ బ్యాక్ తీసుకుని, అనంతరం వారిని అభినందించారు.

# ఏపీని టెక్ హబ్గా మార్చేందుకు గూగుల్తో ఒప్పందం

### చంద్రబాబు, లోకేష్ కృషి ప్రశంసనీయం

### టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతికుమార్



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్తో కుదుర్చుకున్న ఎం.ఓ.యూ రాష్ట్ర సాంకేతిక అభివృద్ధిలో కొత్త మైలురాయిగా నిలుస్తుందని టీడీపీ యువనేత గద్దె క్రాంతికుమార్ అభిప్రాయపడ్డారు. మంగళవారం ఉదయం మీడియా వారితో గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ చూపిస్తున్న దూరదృష్టి వల్లే ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రం వైపు అడుగులు వేస్తున్నాయని అన్నారు. గూగుల్ భాగస్వామ్యం వల్ల రాష్ట్ర యువతకు ఐటీ రంగంలో వేలాది ఉద్యోగావకాశాలు సృష్టించబడతాయని తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతి, కర్నూలు వంటి నగరాలు ఐటీ హబ్బులుగా మారేందుకు ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచస్థాయి టెక్నాలజీ శిక్షణ కేంద్రాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెక్యూరిటీ రంగాల్లో శిక్షణా అవకాశాలు ఏర్పడనున్నాయని వివరించారు. గూగుల్తో కుదిరిన ఈ ఒప్పందం రాష్ట్రాన్ని 'డిజిటల్ ఆంధ్రప్రదేశ్' వైపు తీసుకువెళ్తోందని గద్దె క్రాంతికుమార్ అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పెట్టుబడులను ఆకర్షించే దిశగా దేశంలోనే అగ్రస్థానంలో ఉందని అభిప్రాయపడ్డారు. లోకేష్ సాంకేతిక దృష్టి, యువతపై నమ్మకం ఈ ఒప్పందానికి పునాది అయిందని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నైపుణ్యాలు, పరిశోధన అవకాశాలు లభించనున్నాయని వివరించారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఆంధ్రప్రదేశ్పై నమ్మకం ఉంచడం కూటమి ప్రభుత్వ పాలనకు చంద్రబాబు పనితీరుకు నిదర్శనం అని అన్నారు. యువతకు గ్లోబల్ స్థాయి పోటీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. ఈ ఒప్పందం ద్వారా ప్రతి గ్రామానికి డిజిటల్ సదుపాయాలు విస్తరించనున్నాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సాంకేతికతే బలమని, ఆ దిశగా ఐటి మంత్రి లోకేష్ దృఢంగా కృషి చేస్తున్నారని గద్దె క్రాంతికుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్ హబ్గా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రగతికి తోడ్పడాలని గద్దె క్రాంతి పిలుపునిచ్చారు.



## అమర్ ఆధ్యాత్మిక సేవలు నిరూపమానం

### రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**గుడ్లవల్లేరు అక్టోబరు 14 మేజర్ న్యూస్:** మండలంలోని కౌతవరంకు చెందిన చిరంజీవి క్రియేషన్స్ అధినేత, ధర్మ కార్య సంస్థ ప్రతినిధి చల్లపల్లి అమర్ ప్రసాద్ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు నిరూపమానమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి కొనియాడారు. మంగళవారం మంగళగిరిలోని తన కార్యాలయంలో మంత్రి రామనారాయణరెడ్డిని అమర్ మర్యాద పూర్వకంగా కలిశారు. వేద పాఠశాలలకు అమర్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ఆనం కొనియాడారు. అలాగే దళితవాడల్లో హిందూ మత ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయన పలువురికి ఆదర్శనీయమని ఆనం పేర్కొన్నారు.

# సమాజంపై శ్రద్ధ ఉన్న వాళ్లే ఇలాంటి సేవలు చేస్తారు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సమాజం పట్ల అవగాహన, శ్రద్ధ ఉన్న వాళ్ళు మాత్రమే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయగలరని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డ మండలం రామచంద్రాపురంలోని ఏ- కన్వెన్షన్‌లో థాట్ వేవ్ కంప్యూటర్స్ అండ్ సొల్యూషన్స్ సంస్థ చైర్మన్ రమేష్ తూము (యూఎస్ఏ) కుమార్తె స్టాక్ ద రూమ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ తూము హన్సిక (యూఎస్ఏ) ఆధ్వర్యంలో 2,500 మంది కళాశాల విద్యార్థినులకు సాధికారక అవగాహన సదస్సు - ఆర్గానిక్ పాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ మహిళా శక్తి గొప్పదన్నారు. ఐరన్ లేడి ఇందిరా గాంధీ, డైనమిక్ సీఎం జయలలిత, బెంగాల్ టైగర్ దీదీ మమతా బెనర్జీ ఇలా ఎందరో రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత చాటి చెప్పారన్నారు. కొన్ని సంస్థలు రసాయనాల పూతతో తయారుచేసే శానిటరీ పాడ్స్ వినియోగంతో క్యాన్సర్ తరహా ప్రమాదకర వ్యాధుల బారిన మహిళలు పడుతున్న దశలో అవనిగడ్డ ఝాన్సీ లక్ష్మీభాయ్ తరహాలో హన్సిక ఈ సమస్య గుర్తించి ఆర్గానిక్ పాడ్స్ ఇవ్వటం మంచి నిర్ణయం అన్నారు. చిన్న వయసులోనే సమాజం గురించి ఆలోచించి అమెరికా రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆకాంక్ష కలిగిన హన్సిక ఇదే స్ఫూర్తితో ఎదగాలని కోరారు.

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చిన్న గ్రామం కే.కొత్తపాలెం నుంచి సాఫ్ట్ వేర్ రంగంలో అడుగుపెట్టి అమెరికా, విశాఖపట్నం, హైదరాబాద్, చల్లపల్లిల్లో యువతకు ఉపాధి కల్పిస్తున్న తూము రమేష్ తన కుమార్తె హన్సికను సైతం సేవా మార్గంలో నడపటం ముదావహం అన్నారు. ప్రస్తుత మార్కెట్లో లభిస్తున్న అనేక శానిటరీ పాడ్స్ వినియోగంతో గర్భాశయ క్యాన్సర్, ఇంకా అనేక ఆరోగ్య సమస్యలకు మహిళలు గురవుతున్న దశలో మహిళల ఆరోగ్య సంరక్షణకు ఆర్గానిక్ పాడ్స్ ఇవ్వాలనే మంచి ఆలోచన చేసిన హన్సిక స్ఫూర్తి ప్రదాత అన్నారు. అమెరికా రాజకీయాల్లో అడుగు పెట్టాలనే ఆలోచనలో ఉన్న హన్సికను అభినందించారు. అమెరికా రాజకీయాల్లో రాణిస్తున్న తెలుగువారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.

దాత, కార్యక్రమ నిర్వాహకురాలు హన్సిక తూము మాట్లాడుతూ అరవై మంది దాతల ద్వారా తొమ్మిది వేల అమెరికన్ డాలర్లు నిధులు సమీకరించి, యూఎస్ అంతటా 200లకు పైగా రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పది కంపెనీలతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాధారణ పాడ్స్ వినియోగంతో ఎదురయ్యే సమస్యలు గుర్తించి, తమ స్వగ్రామం కే.కొత్తపాలెంకు పేరు తెచ్చేలా ఈ నియోజకవర్గంలోని 2,500మంది కళాశాల విద్యార్థినులకు ఆర్గానిక్ పాడ్స్ అందించినట్లు తెలిపారు. అనంతరం థాట్ వేవ్ సాఫ్ట్ వేర్ అండ్ సొల్యూషన్స్ చైర్మన్ తూము రమేష్, హన్సిక అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ మాతృమూర్తి, సినీనటి గీతా భాస్కర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నల్లపనేని కీర్తి, ఆలీవ్ మిఠాయి అధినేత ఆలీవ్ దొరరాజు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి, వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మన్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీమ్, అధ్యాపకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన వసతులు కల్పించాలి

**వణుకూరు, పెనమలూరు గ్రామాల్లో గృహ నిర్మాణ లేఔట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ**

**(కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్)**

ప్రభుత్వ గృహ సముదాయాలలో లబ్ధిదారులకు కావలసిన మెరుగైన వసతులు కల్పించుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం పెనమలూరు మండలం వణుకూరు, పెనమలూరు గ్రామాల్లో గృహ నిర్మాణ లేఔట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.తొలుత వణుకూరు గ్రామంలోని గృహ నిర్మాణ లేఔట్ లో జిల్లా కలెక్టర్ కాలినడకన చుట్టూ కలియ తిరిగి నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు గృహ నిర్మాణ సంస్థ డి ఈ శివప్రసాదరావు జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ భూసేకరణ లేఅవుట్ 1 లో 13 ఎకరాల స్థలంలో 720 ప్లాట్లు ఉన్నాయని, మొత్తం 621 ఇల్లు మంజూరు కాగా 450 ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టారని, అందులో 342 ఇళ్ళు పూర్తి అయ్యాయన్నారు.కాలనీలో రహదారులు, మురుగు కాలవలు లేవని వర్షపు నీరు నిలిచి చాలా ఇబ్బంది పడుతున్నామని లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. కుంభ దుర్గ అనే మహిళ తనకు 1988లో 21 సెంట్ల సాగుభూమి ఉండేదని, ఆ భూమిని తమకు తెలియకుండానే గృహాల కాలనీకి తీసుకున్నారని, ఈ విషయమై గత మూడు సంవత్సరాలుగా అధికారులను అడుగుతున్నప్పటికీ ఏమీ పట్టించుకోవడం లేదని తమకు ప్రత్యామ్నాయంగా స్థలం గాని లేదా నష్టపరిహారం గాని ఏమీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుని ఆమెకు న్యాయం చేయాలని తహసిల్దారు గోపాలకృష్ణకు సూచించారు.

అనంతరం వణుకూరులోని కొలుసు పార్థసారథి గృహ నిర్మాణ సముదాయంలో జిల్లా కలెక్టర్ కాలినడకన చుట్టూ కలియ తిరిగి నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు ఈ సందర్భంగా డి ఈ శివప్రసాదరావు జిల్లా కలెక్టర్కు వివరిస్తూ ఈ లేఔట్ 73 ఎకరాల్లో ఉందని, 350 ప్లాట్లు ఉన్నాయని, 1243 ఇల్లు మంజూరయ్యాయని, 656 నిర్మాణం మొదలుపెట్టగా 420 ఇళు పూర్తయ్యాయన్నారు. మిగిలినవి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సరైన రహదారులు, మురుగు కాలువలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కొండరైతే ఇల్లు కట్టుకోలేకపోతున్నామని, అక్కడక్కడ నీరు నిలిచిపోతుందని, ఈ ప్రాంతంలో 300 ఎకరాల వ్యవసాయ ఆయకట్టు భూమి ఉందని రైతు వారి పంట పొలాల్లో ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ కాలనీలో రహదారుల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలనిఅధికారులకు సూచించారు జలవనరుల శాఖ ఈఈ రవికిరణ్ తో ఫోన్లో మాట్లాడుతూ ఒకసారి ఈ కాలనీ సందర్శించి పంట కాలువల పరిస్థితి గమనించి తగిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన పెనమలూరు లోని ప్రభుత్వ లేఔట్ లో ఉన్న గృహాలను చుట్టూ కలియ తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా హౌసింగ్ డి ఈ జిల్లా కలెక్టర్కు వివరిస్తూ మొత్తం 9.7 ఎకరాల్లో 459 ప్లాట్లు ఉన్నాయని, 374 గృహాలు మంజూరు కాగా 350 గృహాల నిర్మాణం ప్రారంభించారని, 278 గృహాలు పూర్తయ్యాయన్నారు. మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా గృహాల లబ్ధిదారులు మాట్లాడుతూ తాము మూడు సంవత్సరాల నుంచి నివసిస్తున్నామని గతంలో అద్దె ఇల్లలో ఉండేవారమని అద్దెలు కట్టుకోలేక



వచ్చామన్నారు. వర్షాలు పడితే పంట కాలువల నుండి నీరు వచ్చి నిలిచిపోతోందని, రహదారులు మురికి కాలవలు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని దోమలు పాములు జెర్రులతో అవస్థ పడుతున్నా మని, రోగాల బారిన పడుతున్నామని, ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదనతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ గృహాల నిర్మాణం ఎలా ఉంది, ఏ సౌకర్యాలు ఉన్నాయి ఏమి లేవు అనే విషయమై పరిశీలించేందుకే తాను పర్యటిస్తున్నానన్నారు. కాలనీలో వారికి కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట హౌసింగ్ జిల్లా అధికారి పోతురాజు,తహసిల్దారు గోపాలకృష్ణ,ఎంపీడీవో ప్రణవి, హౌసింగ్ డిఇ శివప్రసాదరావు, ఏఈ జిలాని, విద్యుత్ శాఖ ఏఈ సూర్యనారాయణ, వణుకూరు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు వీరాంజనేయులు, గోశాల ఇంజనీరింగ్ సహాయకులు అనురాధ, రాజా, పెనమలూరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నరేష్ కుమార్, ఎన్వి సుధీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# బాణసంచా విక్రయదారులు తస్మాత్ జాగ్రత్త

**విజయవాడ, మేజర్ న్యూస్ :** బాణసంచా అమ్మకదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పకపాటించాలని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు షాప్ సీజ్, లైసెన్స్ రద్దుకు వెనకాడబోమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ హెచ్చరించారు. దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మంగళవారం నగరంలోని భవానిపురం ఐరన్ యార్డ్‌లోగల బాణసంచా గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పెద్దయెత్తున కొనుగోలు చేస్తారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బాణసంచ విక్రయదారులు అక్రమ నిల్వలు చేయడంతో పాటు అనుమతులు లేకుండా విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారిని గుర్తించేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలు అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అమ్మకందారులు ప్రభుత్వం నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొందాల్సి ఉంటుందని అధికారులు గుర్తించిన మైదానాలలో మాత్రమే బాణసంచా దుకాణాల ఏర్పాటుకు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు, గ్రామీణ ప్రాంతాలలో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందుగానే అనుమతికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. గతం లో జింఖానా మైదానంలో బాణసంచా విక్రయాలు నిర్వహించిన సందర్భంలో భద్రతాపరమైన లోపాల వలన అగ్నిప్రమాదం సంభవించిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే పటిష్ఠ చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు.బాణసంచ విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడంతో పాటు అగ్నినిరోధక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్ని మాపక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యుత్ అధికారులు షార్ట్ సర్క్యూట్ వంటి సంఘటనలకు తావులేకుండా ముందుగానే తనిఖీలను నిర్వహించి అమ్మకందారులు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణానికి దుకాణానికి మధ్య 3



మీ. దూరం ఉండేవిధంగా చూడటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెసిడెన్షియల్ ఏరియాకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతివ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. మైదానంలో 50కి మించి దుకాణాలకు అనుమతించబోమన్నారు. జన సంచారం లేని సమయంలో మాత్రమే బాణసంచా ఎగుమతులు దిగుమతులు జరపాలని అదే సమయంలో అని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విక్రయదారులకు సూచించారు.



## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి మంగళవారం ఉదయం బందర్ రోడ్ లో ఉన్న సిఎంఆర్ షాపింగ్ మాల్, పుష్ప హోటల్ దగ్గర ఉన్న, అభయ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో నిర్మాణ ఖర్చులు తగ్గుదల







**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జిఎస్టి 2.0) సంస్కరణలతో నిర్మాణ రంగానికి ఊతం లభించిందని, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తో నిర్మాణ ఖర్చులు తగ్గాయని కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రెవిన్యూ సమావేశ మందిరంలో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రచార అవగాహన కార్యక్రమంలో మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. జిఎస్టి 2.0 సంస్కరణలతో నిర్మాణ రంగంలో పొందే ప్రయోజనాలను వివరించే కరపత్రికను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిఎస్టి 2.0 సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు అధిక ప్రయోజనం చేకూరిందన్నారు. గతంలో 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంతో నాలుగు రకాల జీఎస్టీ పన్నుల స్లాబులు ఉండేవని, అయితే కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22వ తేదీ నుంచి పేద, మధ్యతరగతి ప్రజల ప్రయోజనం చేకూర్చే విధంగా కేవలం 5 శాతం, 18 శాతంతో మాత్రమే జీఎస్టీ స్లాబులను ఉంచే విధంగా సంస్కరణలను చేపట్టిందన్నారు. నిత్యావసర వస్తువులు, ప్రాణాంతక వ్యాధుల మందులు, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై ప్రభుత్వం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం గొప్ప శుభ పరిణామం అన్నారు. గత ఐదు సంవత్సరాలలో దాదాపుగా 21 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక అవస్థలు పడ్డారని, ప్రస్తుతం నిర్మాణ సామాగ్రిపై జిఎస్టి తగ్గింపుతో వారందరికీ ఎల్లప్పుడూ ఉపాధి లభిస్తుందన్నారు. సిమెంటుపై గతంలో 28 శాతం జిఎస్టి ఉండగా, ఇప్పుడు 18 శాతానికి తగ్గి 10 శాతం వరకు పొదుపు లభిందన్నారు. అదేవిధంగా మార్బుల్ గ్రానైట్ బ్లాక్స్, ఇసుక ఇటుకలు, వెదురు ఫ్లోరింగ్, వడ్రంగి పరికరాలు, సున్నం ఇటుకలపై గతంలోని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గి 7 శాతం మేర ప్రయోజనం కలిగిందని మంత్రి వివరించారు. ఆ విధంగా వెయ్యి చదరపు అడుగుల ఇంటి నిర్మాణ ఖర్చు సుమారు రూ.30 లక్షలు అయితే, ప్రస్తుత జిఎస్టి తగ్గింపుతో మొత్తం మీద దాదాపు రూ.1.37 లక్షల మేర పొదుపు చేకూరుతుందన్నారు. ఈ ఏడాది 1,146 మంది బాల కార్మికులను గుర్తించి వారిని పాఠశాలకు పంపించడం జరిగిందని మంత్రి తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు నిర్మాణంలో వస్తున్న కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం పై వర్క్ షాప్ లు నిర్వహించి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ గతంలోని జీఎస్టీ స్లాబులను సరళతరం చేసి సామాన్య ప్రజానీకానికి లబ్ధిచేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ధరలను తగ్గించిందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ, అది పొదుపు రూపంలో ప్రజలకు చేరుతుందన్నారు.

జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలపై పట్టణ స్థాయి నుంచి గ్రామాల స్థాయి వరకు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్నామన్నారు. ఆ ప్రచారంలో భాగంగా మచిలీపట్నంలోని జెడ్పీ కన్వెన్షన్ హాల్లో అక్టోబర్ 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు వారం రోజులు పాటు షాపింగ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశామని తెలుపుతూ, ప్రజలందరూ సందర్శించాలని, తగ్గిన జీఎస్టీ ధరలపై అవగాహన కలిగి లబ్ధి పొందాలని ఆయన కోరారు. శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జిఎస్టి సంస్కరణల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. గత ఐదు సంవత్సరాలలో ధరల పెరుగుదల, ఇసుక కొరత వల్ల నిర్మాణరంగం కుంటుపడిందని, అయితే నిర్మాణ సామాగ్రిపై జిఎస్టి తగ్గింపుతో బలోపేతం అయి దండిగా ఉపాధి లభిస్తుందన్నారు. జిఎస్టి తగ్గింపు ధరల వివరాలను వ్యాపార వాణిజ్య సంస్థలు తెలుగులో ముద్రించి బ్యానర్లను ప్రదర్శించే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా కార్మిక చట్టం తెలుగులో పొందుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా మంత్రిని కోరారు. కార్యక్రమంలో జీఎస్టీ ప్రచార కమిటీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కల్పన, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు జి శ్రీనివాసరావు, యువ నాయకుడు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి మెప్మా పీడీ సాయిబాబు, కూటమి నాయకులు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదు

## డిప్యూటీ మేయర్ శైలజా రెడ్డి



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలని ప్రైవేట్ పరం చేయటానికి వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు తొలి రోజు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లోని 58 వ డివిజన్ లో నందమూరి నగర్ వద్ద డిప్యూటీ మేయర్ అవుతు శైలజా రెడ్డి అధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శైలజా రెడ్డి మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రంలో పాల్గొనటం వారి నిరసన తెలియచేయటం కూటమి పై వ్యతిరేకమన్నారు. అదేవిధంగా 16 నెలల కూటమి పాలన వైఫల్యానికి నిదర్శనమని, కూటమి ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# భక్తుల విరాళాల దోపిడి పై చర్యలు తీసుకోండి



**జగ్గయ్యపేట అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** పట్టణంలోని బలుసుపాడు రోడ్ ల ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న అవినీతిపై అలాగే ఆ దేవాలయ ఆస్తుల ఆక్రమణపై విచారణ జరిపించి దోపిడీదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన సిహెచ్ శ్రీనివాసరావు సి.శ్రీనివాస రావు లోకయుక్తలో, జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేయడంతో విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆదేశాల ప్రకారం పట్టణానికి చెందిన చౌడవరపు జనార్ధన్ రావు, లక్ష్మీ, అనువారు దేవాలయంలో జరుగుతున్న వివిధ రకాల పూజల పేరుతో భక్తుల నుండి వచ్చిన విరాళములను, స్వామివారి ఆస్తులు ద్వారా వచ్చిన అద్దెలను వారు సొంత ఖజానాకు మార్చుకోవడం జరుగుతుందని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆలయ కార్యనిర్వాహణాధికారికి ఆదేశాలు పంపినట్లు సమాచారం. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి చెందిన విలువైన ఆస్తులతో పాటు స్వామి వారి పేరున విరాళాలు పూజల పేరున చందాలు వంటి వాటి వసూళ్లతో స్వామివారికి లక్షలాది రూపాయలకు శఠకోపం పెడుతున్నారని వారు తెలిపారు. దీనిపై ఇప్పటికే జిల్లా దేవాదాయ శాఖ అధికారి, నందిగామ ఇన్స్పెక్టర్లు వేరువేరుగా విచారణ జరిపారు. ఆలయ కార్య నిర్వాహణాధికారి జయప్రకాష్ మాత్రం పొంతనలేని సమాధానాలతో కాలయాపన చేస్తున్నారు. స్వామివారికి చెందిన పూజలు విరాళాలతో పాటు ఆస్తులు కూడా ఇతరులు అనుభవిస్తున్న ఆలయ అధికారి జయప్రకాష్ మాత్రం విధులను నిర్లక్ష్యం చేస్తూ తమ స్వార్ధంతో పనిచేస్తున్నారని ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఆలయ అధికారి జయప్రకాష్ చందాలు పూజలు తదితర వాటి పేరుతో విరాళాలు వసూలు చేసే ప్రైవేటు వ్యక్తులు చౌడవరపు జనార్దన్ రావు, లక్ష్మి తదితరులు ఇప్పటికే పెద్ద ఎత్తున వసూలు చేసినట్లు దేవాదాయ శాఖ నిర్ధారణ చేయడం జరిగింది. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని డిప్యూటీ కమిషనర్ ఆలయ అధికారి ఆదేశించడం జరిగింది. ఫిర్యాదు దారులు శ్రీనివాసరావు మాత్రం అక్రమాలకు పాల్పడిన వారికి సహకరిస్తూ విధులు ను నిర్లక్ష్యం చేసిన ఆలయ అధికారి జయప్రకాష్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు మరోసారి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ డీకే బాలా



**పామర్రు మేజర్ న్యూస్ :** గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గృహ నిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పామర్రు మండలం జురువరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ ఎఇ పవన్ జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ మొత్తం 66 ఇళ్లు మంజూరయ్యాయని, అందులో 56 ఇళ్ళు నిర్మాణం చేపట్టగా 33 పూర్తయ్యాయన్నారు. మిగిలినవి వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని వివరించారు. ఇళ్ళ నిర్మాణానికి కావలసిన స్టీలు, సిమెంటు, ఇసుక వంటి వాటిని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందించాలని, త్వరితగతిన ఇళ్ళు పూర్తయ్యేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, ఈ ఈ బుచ్చిబాబు, పామర్రు తహసిల్దారు జి. రవికాంత్, ఎంపీడీవో కె.జ్యోతి, ఇంజనీరింగ్ సహాయకులు భవాని, సర్వేయర్ లక్ష్మీ దుర్గ తదితర అధికారులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999